# మార్చి ఒకటిన కరీంనగర్ లో నిర్వహించే ఉద్యమకారుల కృతజ్ఞతా సదస్సును విజయవంతం చేయండి

**- మంథనిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి**




**అక్షర వేదం/మంథని,ఫిబ్రవరి27:** కరీంనగర్ లో మార్చి ఒకటిన నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమ కారుల కృతజ్ఞతా సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంథని నియోజక వర్గం ఇంచార్జీ గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాట్లాడుతూ ఉద్యమకారులకు బాసటగా నిలుస్తామని ప్రజా ప్రభుత్వం హామీ ఇవ్వడం హర్షనీయమని,ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి ప్రభుత్వం వెంటనే సంక్షేమ పథకాలు అందించి ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై కరీంనగర్ లో కృతజ్ఞతా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని ఈ సదస్సు కరీంనగర్ లోని అమరవీరుల స్తూపం నుండి ప్రెస్ భవన్ వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క ఉద్యమకారుడు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం,మంథని విజయ్ కుమార్,గుర్రం దేవేందర్,రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్,మంథని మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య,ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య,ఉపాధ్యక్షుడు కొండల సమ్మయ్య సీనియర్ ఉద్యమ నాయకుడు రొడ్డ లింగయ్య జమ్మిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు..

## మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రధమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్

**- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తాం**




**అక్షర వేదం/మంథని,ఫిబ్రవరి 27:** ప్రజాస్వామ్యంలో పాత్రికేయ వృత్తి బాధ్యత యుతమైన ఎంతో ప్రాధాన్యత కలిగి ప్రజా సమస్యల పట్ల పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమైనదని మంథని మున్సిపాలిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాకంటే ముందుగా జర్నలిస్టులకే పూర్తి అవగాహన ఉంటుందని మీ దృష్టికి వచ్చిన సమస్యలను మాకు వివరిస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలు మాకు తెలుసని పాత్రికేయులకు ఎలాంటి జీతా భత్యాలు లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులైన జర్నలిస్టులకు కూడా వర్తించేలా ప్రయత్నిస్తారని అన్నారు. గతంలో నేను సర్పంచ్ గా ఉన్న సమయంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేశారని మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు కూడా మంత్రి సహకారంతో అర్హులైన జర్నలిస్టులకు స్థలంతో పాటు,ఇండ్ల మంజూరుకు మా వంతు కృషి చేస్తామని అన్నారు. మంథని ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజా సంఘాల నాయకులు బూడిద గణేష్,మేడగోని రాజమౌళి గౌడ్,బూడిద తిరుపతి,బెజ్జంకి డిగంబర్,ఇరుగురాల ప్రసాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారి




మల్లేష్ యాదవ్,సహాయ కార్య దర్శులు మాదరబోయిన కిషన్, మాటేటి కుమార్ ప్రెస్ క్లబ్ మండల కన్వీనర్ మహావాది సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు బొల్లవరం విజయనంద రావు,కార్యవర్గ సభ్యులు వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,విజయానందరావు పాత్రికేయులు రామడుగు శ్రీనివాస్,మాదేశి శ్రావణ్,ఎగోలపు సంతోష్ గౌడ్, అనుముల వీరస్వామి,మంథని లక్ష్మణ్, చీరాల రవీందర్, దనగామ సద్వాల్,ఆకుల రాజు,అమ్ము శ్రీనివాస్,చేలుకల యుగేందర్,ఆకుల వేణు,కాసర్ల శంకర్,కాసిపేట శ్రీకాంత్,ఆసంపల్లి స్వామి,రావుల రాజ్ కుమార్,ఎండి సుభాన్ తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు




మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో 23.02.2026 నుండి 27.02.2026 వరకు (5) రోజులు జైపూర్ మండలంలోని 10 గ్రామపంచాయతీలో వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు రైతు వేదిక, జైపూర్ నందు నిర్వహించడం జరిగింది. శిక్షణ తరగతుల యందు (94) మంది వార్డు సభ్యులు హాజరు కావడం జరిగింది. నలుగురు టీ ఓ టీ లు ఐదు రోజులు వార్డు సభ్యులకు సర్పంచ్ , వార్డు సభ్యుల విధులు, నూతన పంచాయతి రాజ్ చట్టం, గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలు, నిర్వహించే రికార్డులు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలు తదితర అంశాలపై శిక్షణ అందించడం జరిగింది. ఈరోజు తేదీ 27.02.2026 చివరి రోజు అయినందున ఈ ఐదు రోజులు వార్డు సభ్యులు నేర్చుకున్న అంశాలపై పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్లు అందజేయడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులకు హాజరైన వార్డు సభ్యులు మాట్లాడుతూ ఈ 5 రోజుల శిక్షణ తరగతులు తమకు ఎంతగానో ఉపయోగ పడ్డాయని, చాలా క్రొత్త విషయాలు నేర్చుకున్నామని, పంచాయితి రాజ్ చట్టంపై మరియు ఇతర అంశాలపై పూర్తి అవగాహన కలిగించి, మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 5 రోజులు చక్కగా శిక్షణ అందించి, శుభ్రమైన నీరు ఆహారం అందించి నందుకు దన్యవాదములు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ తమ అనుభవాలు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ జి.సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు హాజరై శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను గ్రామ పంచాయతీలలో అమలులోకి వచ్చేటట్లు చేసి, గ్రామ పంచాయతీలను ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు. అనంతరం, వార్డు సభ్యులకు సర్టిఫికేట్లు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంపీఓ లతో పాటు టీ ఓ టీ లు పి.సురేష్, ఎన్.దేవేందర్, ఎం. సురేష్ , ఈ. రమేష్, పంచాయతి కార్యదర్శులు సుమన్, సురేష్, ఉదయ్, సత్యనారాయణ,సురేందర్, సాయి రజిత, తిరుమల, రమాదేవి, పావని, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రెటరీ రంగన్న

**- జనం జాగృతి బాట అయిజ మండల అధ్యక్షుడు యల్లాగౌడ్ మాట్లాడుతూ**



**అక్షర వేదం జోగులాంబ గద్వాల జిల్లా**

అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఏక్లాస్ పురం గ్రామం పూర్తిగా వివరాల్లోకి వెళితే గ్రామంలో మురికి కాలువలు టైమింగ్ ప్రకారం క్లీన్ చేయకపోవడం వలన దోమలు దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్లీచింగ్ పౌడర్ మెయిన్ రోడ్ లో మాత్రమే చల్లడం లోపల సందుల్లో వీధుల్లో అసలు పట్టించుకోకపోవడం వల్ల దోమల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దీని విషయంలో పలుసార్లు పంచాయతీ సెక్రెటరీ రంగన్నకు జనం జాగృతి బాట అధ్యక్షుడు యల్లాగౌడ్,ప్రస్తావిస్తే నాకెందుకు చెప్తున్నావ్ నీకు ఇష్టం వచ్చిన చోట కంప్లైంట్ చేసుకో కలెక్టర్ కాకపోతే నా పై అధికారులకు ఎవరికైనా చేసుకో అని మాట్లాడడం జరిగింది. అని ఆయన తెలియజేశాడు.

## ఖనిలో జాగృతి సంబరాలు...



**అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి27**

సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖనిలో సంబరాలు. సిబిఐ కల్వకుంట్ల కవితపై పెట్టిన కేసుని తప్పుడు కేసు అని కోర్టు కొట్టేసిన సందర్భంగా.. న్యాయం గెలిచింది.. ధర్మం నిలిచింది అని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పటాకులు పేల్చి స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోషిక అశోక్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ భువన చంద్ర, జాగృతి రాష్ట్ర నాయకులు హరీష్ గౌడ్, ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ శాంతి స్వరూప్, మంథని నియోజకవర్గ ఇంచార్జి వంశీ, శ్రీకాంత్ రెడ్డి , జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు విద్యార్థి విభాగం చిట్యాల నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణకు ఇది ఒక శుభపరిణామమని అందరూ సంతోషించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు సునీల్, హెచ్ఎంఎస్ నాయకులు బ్రాంచ్ కార్యదర్శి శ్రీకాంత్, అనిల్ కుమార్, బబ్లు, సతీష్, శ్యామ్, వేణు, శంకర్, అబ్బాస్, సాయి, అంజి, మహిళ సోదరమణులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపాపను చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి27 :**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై దాడి చేసి పసిపాపను చంపిన హంతకులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లింగమల్ల జ్యోతి-శంకరయ్య దంపతులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రపంచమంతా సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతుంటే భారతదేశంలో మాత్రం కుల వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. సాకలి దాన అంటూ దుర్భాషలాడి తల్లిదండ్రులను హింసించి పసిపాపను చంపడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్ట్,ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అని వ్యాఖ్యానించడం సమంజసం గా లేదు.

**- తపస్ హనుమకొండ జిల్లా శాఖ**



తపస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్

(అక్షర వేదం ప్రతినిధి, హన్మకొండ ) తెలంగాణ విద్యా విధానం 2026 పేరుతో నిన్న ముఖ్యమంత్రికి సమర్పించిన రిపోర్టులో ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ప్రవేశపెడతామని పేర్కొనడం ద్వారా విద్యార్థుల బాల్యంపై భారం పడుతుందని బత్తిని వీరాస్వామి గౌడ్ జిల్లా అధ్యక్షులు, ప్రతాపగిరి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శితెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా శాఖ సమాజసంగా లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ విద్యావిధానం 2026 రిపోర్టు లో కొన్ని అంశాలు స్వాగతించేవిగా ఉన్నప్పటికీ మరికొన్ని అంశాలు అసంబద్ధంగా కనపడుతున్నాయని వాటి సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయడం ఆహ్వానించదగ్గ విషయమైనప్పటికీ పూర్వ ప్రాథమిక విద్యను బోధించడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉందనీ, ప్రత్యేక కళాశాలల ద్వారా శిక్షణ ఇచ్చి కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా పర్మినెంట్ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు వారి సర్వీసు, సేవలను బట్టి కాకుండా ప్రతిభ ఆధారంగా ఇస్తామనడం అనేక ప్రతికూల అంశాలకు దారితీస్తాయి అన్నారు. అదేవిధంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ బోర్డులను విలీనం చేసే ప్రక్రియలో ఎదురయ్యే ప్రతికూల అంశాలను లోతుగా చర్చించాలన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరికాదని, ఉపాధ్యాయుల అర్హతలు, సేవలు, పే కమిషన్ సిఫార్సుల ప్రకారమే ఇతర ఉద్యోగుల తో పాటు ఉపాధ్యాయుల వేతనాలు కూడా నిర్ణయించబడతాయన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో కొన్ని గ్రామాలలోని పాఠశాలను విలీనం చేసి, ఆయా గ్రామాలలో బడులు లేకుండా చేసి,బస్సుల ద్వారా విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుతం నిర్వహించబడుతున్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలి అన్నారు.

ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తూ, సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ విధానాన్ని మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలను కూడా మూసివేయాలన్నారు.విద్యకు బడ్జెట్ కేటాయింపుల పెంపు, మధ్యాహ్న భోజనం ధరల పెంపు మరియు సత్వర చెల్లింపులు, యూనివర్సిటీలకు స్వయంప్రతిపత్తి, ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ, నిధుల కేటాయింపు, ప్రైవేటు రంగంలో ఫీజులను నియంత్రణ వంటి అనేక స్వాగతించాల్సిన అంశాలు ఉన్నాయని వాటిని అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. నూతనంగా రాబోయే నూతన ఉపాధ్యాయ నియామకలలో మొదటగా ఐదు సంవత్సరం ల కాలం కాంట్రాక్టుగా తీసుకుని వారి యొక్క పని తీరు ఆధారంగా వారిని కొనసాగించాలనే ప్రతిపాదన సమంజసం కాదు.నూతన జాతీయ విద్యా విధానాన్ని యథావిధంగా అమలు చేయాలి. మాతృ భాషను బోధనలో నిర్వీర్యం చేయడం తగదు.

-- బత్తిని వీరాస్వామి గౌడ్ జిల్లా అధ్యక్షులు.

-- ప్రతాపగిరి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా శాఖ

# సమాజ సమగ్ర అభివృద్ధికి సైన్స్ మూలం

**(జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 ని పురస్కరించుకొని )**



ప్రతాపగిరి శ్రీనివాసు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, హనుమకొండ

1928లో సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు గుర్తుగా భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు శాస్త్రీయ ఆలోచన, ఆవిష్కరణ మరియు స్థిరమైన అభివృద్ధి మరియు ప్రపంచ శ్రేయస్సులో సైన్స్ మరియు టెక్నాలజీ పాత్ర గురించి అవగాహనను ప్రోత్సహిస్తుంది కాబట్టి ఇది చాలా ముఖ్యమైనది. 2026 జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క థీమ్ "సైన్స్‌లో మహిళలు: వికసిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం", ఇది భారతదేశ అభివృద్ధికి మహిళా శాస్త్రవేత్తల సహకారాన్ని హైలైట్ చేస్తుంది. యువ మనస్సులను ప్రేరేపించడానికి మరియు శాస్త్రీయ విజయాలను గుర్తించడానికి సైన్స్ ప్రదర్శనలు, సెమినార్లు మరియు అవార్డులతో సహా వివిధ కార్యక్రమాల ద్వారా ఈ రోజు గుర్తించబడుతుంది.

**జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క కొన్ని ముఖ్య లక్ష్యాలు:**

శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం: విద్యార్థులను ప్రశ్నించడానికి, గమనించడానికి, ప్రయోగాలు చేయడానికి మరియు తార్కికంగా ఆలోచించడానికి ప్రోత్సహించడం.

- స్ఫూర్తిదాయకమైన ఆవిష్కరణ: సైన్స్ మరియు టెక్నాలజీలో భారతదేశం యొక్క పురోగతిని ప్రదర్శించడం.
- సుస్థిర అభివృద్ధికి తోడ్పడటం: వాతావరణ మార్పు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సైన్స్ పాత్రను నొక్కి చెప్పడం. ద్వారా సమాజంలో నూతన ఆవిష్కరణలు సృష్టించబడి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి జరగడానికి సైన్స్ దినోత్సవ వేడుకలు ఎంతగానో దోహదపడతాయని ఆశిద్దాం.

# వేలాల మల్లన్న గుట్టపై18 వ గిరి ప్రదక్షిణ

**భక్తులకు అన్నదానం చేసిన జైపూర్ ఎంపీడీవో సత్యనారాయణ**



అక్షర వేదం, జైపూర్ మంచిర్యాల్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్,వేలాల గ్రామంలో వేలాల శ్రీ గట్టు మల్లన్న స్వామి గుట్ట మీద ప్రతి నెల ఆరుద్ర నక్షత్ర రోజున గిరి ప్రదక్షణ చయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్,వేలాల దేవస్థానము ఈ ఓ రమేష్, వేలాల సర్పంచ్ డేగ స్వప్న నగేష్, ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు, పంచాయతీ సెక్రటరీరాకేష్, గ్రామ వార్డ్ మెంబర్లు ముఖ్యంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయడం జరిగింది.

వేలాల గ్రామస్తులు, చుట్టూ పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం భక్తులకు జైపూర్ మండల్ ఎంపీడీవో సత్యనారాయణ గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది.దేశ రక్షణ ధర్మ రక్షణకీ ఇలాంటి గిరీ ప్రదక్షిణలు చేయాలని అని పిలుపు నిచ్చారు

# కర్రె స్వామికి నివాళులు అర్పించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు





ఎల్కతుర్తి: కర్రె స్వామి భౌతిక కాయాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సందర్శించి నివాళులు అర్పించారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన కర్రె స్వామి(55) అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా కర్రె స్వామి భౌతిక దేహంపై సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పూల మాల వేసి నివాళులర్పిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో కర్రె స్వామి అనారోగ్యంతో అమరత్వం పొందడం బాధాకరమని, కర్రే స్వామి కష్టనష్టాల్ని ఎదుర్కొని మంచితనంతో, కలుపుకోలుతనంతో ఎంతో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అన్నారు. కర్రే స్వామి మరణం ఆ కుటుంబానికి, సమాజానికి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, ఎన్ ఎ స్టాలిన్, గ్రామ ఉప సర్పంచ్ మారుపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పలుగుల గ్రామంలో మరణించిన కొట్టే అంకులు కుటుంబాన్ని పరామర్శించిన

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**



అక్షర వేదం/మహాదేవపూర్, ఫిబ్రవరి 27: మహదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామపంచాయతీ పరిధిలోని కొట్టే అంకులు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల కుమార్ ,మాజీ సర్పంచ్ లస్మయ్య, వార్డ్ నెంబర్లు నిట్టూరి రమాదేవి, నిట్టూరి రమేష్, నిట్టూరి రాజబాబు మాజీ వార్డు నెంబర్ మచ్చ రాజేష్, సురేష్ ,బానేష్ సంపత్, మానేం శ్రీనివాస్ ,సమ్మయ్య ,శంకర్, కర్ణాకర్ ,రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక పీజీ హెచ్ఎంలనే ఎంఈఓగా ప్రకటించాలి

**- టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ**



అక్షర వేదం/ మహాముత్తారం, ఫిబ్రవరి 27 : మహాముత్తారం మండలంలో స్థానిక పీజీ హెచ్ఎం లనే మండల విద్యాశాఖ అధికారిగా ప్రకటించాలని టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం ప్రధానోపాధ్యాయులు మందల రవీందర్ రెడ్డిని మహాముత్తారం విద్యాశాఖ ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడం ద్వారా ఆయన స్థానికంగా అందుబాటులో ఉండటం లేదన్నారు. తద్వారా విద్యారంగ సమస్యలు ఎక్కడికక్కడ పేరుక పోయాయని తెలిపారు. ఉపాధ్యాయుల మెడికల్ లీవ్స్, వివిధ గ్రామాల పాఠశాలలకు, విద్యార్థులకు సంబంధించినటువంటి సమస్యల పరిష్కారం కొరకు భూపాలపల్లికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి మహాముత్తారం మండలం పట్ల దృష్టి సారించి విద్యారంగ సమస్యల కోసం కృషి చేయాలన్నారు. గతంలో మండలంలో పిజిహెచ్ఎంలు లేకపోవడం ద్వారా మందల రవీందర్ రెడ్డిని ఎంఈఓ గా నియామకం చేశారని ప్రస్తుతం పీజీహెచ్ఎంలు ఉన్నారు గనుక వారి సీనియారిటీ ప్రకారం గుర్తించి స్థానిక ప్రధానోపాధ్యాయులలో ఒకరిని ఎంఈఓ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు బ్యాంకిగ్ మరియు సైబర్ నేరల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి**




అక్షర వేదం/మహాముత్తారం, ఫిబ్రవరి27 : మహాముత్తారం మండల కేంద్రంలో ఎంపీడీఓ నిశాంత్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆర్థిక అక్షరాశ్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా అర్బీఐ ఏజిఎం యశ్వంత్ సాయి మరియు భూపాలపల్లి జిల్లా ఎల్ డి ఎం తిరుపతి హాజరయ్యారు. యశ్వంత్ సాయి మాట్లాడుతూ..ప్రజలందరూ బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకుని, ఆర్థిక క్రమశిక్షణతో సురక్షితమైన లావాదేవీలు నిర్వహించాలన్నారు.

రైతులు, మహిళలు, చిన్న వ్యాపారవేత్తలు,విద్యార్థులు బ్యాంకింగ్ రంగంలోని మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భూపాలపల్లి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ ముఖ్యంగా సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలపకూడదని, ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ లు జోడే బాలకృష్ణ,మారగోని రాజేష్,రత్నం నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు , వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

